
https://epaper.thovvanews.in

జనరల్ న్యూస్

# ఆశతో కాదు ఆశయంతో వచ్చిన నన్ను ఆశీర్వదించి గెలిపించండి

## బ్యాట్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించండి

### బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తేజావత్ కళ్యాణి




తొవ్వ స్వాగతం ,కేసముద్రం, డిసెంబర్ 08:
మండలం లోని నర్సింహుల గూడెం గ్రామ సర్పంచ్ బరిలో ఉన్నత విద్యావంతురాలు నిలిచింది. గ్రామానికి చెందిన తేజావత్ కళ్యాణి ఉన్నత విద్యను పూర్తి చేసుకుని, గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి స్థానం మహిళలకు రిజర్వ్ కావడంతో బిఆర్ఎస్ మద్దతుతో నామినేషన్ వేసి సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు. గతంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ కి కళ్యాణి వాళ్ల పెద్దనాన్న కుమారుడు తేజావత్ అరుణ్ పాండ్యన్ సర్పంచ్ ఎన్నికయ్యారు. ఆశతో కాకుండా ఆశయంతో ముందుకొస్తున్న తనను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుకున్నారు.

# సంక్షేమం,అభివృద్ధి చూసి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

## ఎన్నికల తరువాతఅభివృద్ధి పరుగులు పెట్టిస్తాం

## అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలి

## ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్,డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా

### నెల్లికుదురు మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం





తొవ్వ,నెల్లికుదురు-డిసెంబర్ 08:
కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి స్థానిక ఎన్నికల్లో సర్పంచ్,వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని డిసిసి అధినేత ఎమ్మెల్యేతో కలిసి కొనసాగించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు.పార్టీ గీత దాటి ఎన్నికల్లో వ్యవహరిస్తే వాత పెట్టక తప్పదని హెచ్చరించారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయంగా ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థి రంగయ్య.




కేసముద్రం, డిసెంబర్ 08,తొవ్వ: గ్రామాభివృద్ధి ద్యేయంగా స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు మర్రితండా గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ధరావత్ రంగయ్య తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజల అవసరాలు తీర్చేలా ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చినట్లు రంగయ్య తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి స్వతంత్ర అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు గెలిపించాలని గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# -ఎర్రబెల్లి గూడెం రోడ్డు నిర్మించాకే గ్రామానికి వస్తా

## -ఎమ్మెల్యే మురళి నాయక్



గత ప్రభుత్వ హయాంలో రోడ్లు అద్వానంగా మారాయని కాచికల్ నుండి మేచరాజుపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మించాకే ఎర్రబెల్లి గూడెం గ్రామానికి వస్తానని హామీ ఇచ్చారు. ఆయా గ్రామంలో సమస్యల్ని త్వరలో పరిష్కరిస్తానని అన్నారు.బ్రాహ్మణ కొత్తపెల్లి లో చేరికలు.-బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు పయ్యావుల వెంకటయ్య సమక్షంలో యాదవులు అయిలుమల్లు, రాములు,బర్రె కొమురయ్య, గోపాలు,బొమ్మన బోయిన మహేష్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆ గ్రామ గంగ దేవత గుడికి ఐదు లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా నేతలు నాయిని సత్యపాల్ రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, కాసం రంజిత్ రెడ్డి గుగులోతు బాలాజీ నాయక్,, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, మండల నేత ఆకుతోట సతీష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పూర్ణచందర్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# కాంగ్రెస్లో చేరిన నకరకంటి సుదర్శన్ దంపతులు

రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నకిరేకంటి సుదర్శన్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి గరికె సత్యనారాయణ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నార

# అందుబాటులో ఉండి సేవలందిస్తా

## ఇస్కిల్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ళ చందన వెంకటరెడ్డి

**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తొవ్వ ప్రతినిధి:డిసెంబర్ 8**



ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవకురాలిగా ఇస్కిల్ల గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ళ చందన వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం నాడు ఉదయం 5వ వార్డు,7వ వార్డు, 1వ వార్డులో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు.గ్రామ ప్రజలు ఒకసారి తనకు సర్పంచ్ గా అవకాశము కల్పించాలని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తనకు గ్రామ ప్రజలు మద్దతు ఇచ్చి ప్రజలను ఓటు అభ్యర్థించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ పైళ్ల పద్మజ మరియు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ఓ ... ఓటరు మహాశయా కనికరించు..

**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తొవ్వ ప్రతినిధి:డిసెంబర్ 8**




ఓ ఓటరు మహాశయా నేను పేదోన్ని మంది మార్బలం లేనోడ్ని, దళిత బిడ్డను, పేద దళిత కుటుంబంలో పుట్టి ప్రజాసేవకై మీ ముందుకు వచ్చాను ఆశీర్వదించండి అని బీఎస్పీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నకిరేకంటి నరేష్ ఓటు అడుగుతున్న దృశ్యం మండల ప్రజలను ఆకర్షించింది.

నాయక్ బండ వెంకన్న వెంకటయ్య దుర్గమ్మ పవన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం బలపరిచిన అభ్యర్థి ఇసంపెల్లి సంగీతను గెలిపించాలి

## అట పాటలతో వాడవాడన కళకారులతొ ప్రచారం నిర్వహించిన వామపక్ష పార్టీల నేతలు



తొవ్వ, నెల్లికుదురు, డిసెంబర్08
మండలంలోని మునిలవేడు గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థిని ఇసంపెల్లి సంగీతని గెలిపించాలని సిపిఎం, సిపిఐ పార్టీల నేతలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా అనే మార్గమని ఆ దిశగా వ్యవసాయ కార్మికులు రైతులు అసంఘటిత కార్మికులు మహిళలు మేధావులు విద్యార్థులు అధిక సంఖ్యలో తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ గెలిపించాలని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రైతులకు గిట్టుబాటు ధర కావాలని ఎరువులు ఉచితంగా అందించాలని వ్యవసాయ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఎన్నికల ముందు ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయాలని ప్రభుత్వా ని డిమాండ్ చేశారు పేద ప్రజల సమస్యల కోసం రాజకీయాలకతీతంగా పనిచేసే గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో తమ వంతు బాధ్యతగా నిర్వహిస్తానని అన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ నాయకులు బత్యం సత్యనారాయణ ఎండి యాకూబ్ మచ్చ వెంకన్న బిచ్చ

జిల్లా వార్తలు
సోమవారం,08-12-2025

# ప్రజా సేవ కోసమే పుట్టిన కుటుంబ బిడ్డ యసం రమేష్

## రమేష్ సతీమణి సంధ్య ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా

## ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు

## నైనాలలో బారసా అభ్యర్థుల గెలుపు కోరుతూ జోరుగా ప్రచారం

**తొవ్వ,నెల్లికుదురు-డిసెంబర్ 08**

ప్రజా సేవ కోసమే పుట్టిన కుటుంబం నుంచి వచ్చిన సేవా దృక్పథం కలిగిన యువ నాయకులు యాసం సంధ్య రమేష్ ను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి బాధ్యత తానే చూసుకుంటానని ఎమ్మెల్సీ రవీందర్రావు స్పష్టం చేశారు .సోమవారం మండలంలోని నైనాలలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన యాసం సంధ్య రమేష్ గెలుపు ను ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా ప్రజల కోసం యాసం రమేష్ ఎంతో సేవ చేశారని,గ్రామ నాయకుడుగా కాకుండా సేవకుడిగా వారి తండ్రి ప్రభాకర్ ఎంతో సేవలందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల కోసం పరితపించే యాసం ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు అమూల్యమైన మీ ఓటును బ్యాట్ గుర్తుపై వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.





### తండ్రి ప్రభాకర్ ఆశయాల కోసం పనిచేస్తా

### -బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్

తన తండ్రి ఆశయాల కోసం జీవితాంతం ప్రజాసేవ పునరాంకితమైతానని రమేష్ తెలిపారు.పార్టీలకతీతంగా కులాలకతీతంగా, మతాలకతీతంగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్,యువ నాయకులూ సర్పంచ్ అభ్యర్థిని యాసం సంధ్య, వార్డ్ అభ్యర్థులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా చిన్న కిష్టాపురం గ్రామపంచాయతీ:

**గెలుపు దిశగా గుగులోత్ సుశీల నాను నాయక్.**

తొవ్వ,ప్రతినిధి ,డిసెంబర్ 08:

మహబూబాబాద్ మండలం కేంద్రంలోని కిష్టాపురం గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన గుగులోత్ సుశీల నాను నాయక్ గెలుపు దిశగా ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుశీల మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే తాగు నీటి, రోడ్లు, డ్రైనేజీ, సైడ్ కాలువలు గ్రామాలలో పేరుకుపోయిన చెత్తను వెంటనే పారిశు ద్ధ్య కార్మికులను సంప్రదించి మంచి కార్యక్రమాలు చేసి ఎలాంటి సమస్య అయినా వెంటనే స్పందించి తీరుస్తానని చెప్పారు.అలాగే నన్ను ఈసారి గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యలు అన్ని పరిష్కరిస్తానని గ్రామంలో నేను మంచి పేరు హోదా కలిగి ఉన్న వ్యక్తిని నేనేనని గ్రామ చిన్న పెద్ద గ్రామ ఓటర్లు మద్దతు నాకే ఉన్నాయని తప్పకుండా ఈసారి నేనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారూ

# కాంస్య పతకం సాధించిన ఖాజామియా

**తొవ్వ, నర్సింహులపేట, డిశంబర్. 08**



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రాని చెందిన. మహమ్మద్ ఖాజామియా. ఆదివారం హైదరాబాద్ లో ఉస్మానియా యూనివర్సిటీ క్రీడామైదానములో నిర్వహించిన 7 వ సీనియర్ సిటీజన్ ఓపెన్ అథ్లెటిక్స. ఛాంపియన్ షిప్ మీట్ లో పల్గొని 65 ం ఏజ్ గ్రూప్ లో ట్రిపుల్ జంప్ ఈవెంట్ లో పాల్గొని 3 స్తానంలో నిలిచి కాంస్య పతక్షాన్ని సాదించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా కాంస్య పతకం సాధించిన ఖాజామియా కి గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.




# ఉంగరం గుర్తుకు ఓటేయాలని ఇడం రాధా శ్రీనివాస్ విస్తృత ప్రచారం

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: డిసెంబర్ 8 :**

రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇడెం రాధా శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తో కలిసి 9,10,11,12 వార్డులలో విస్తృత ప్రచారం చేశారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.



# గెలిపిస్తే ..సేవకురాలిగా పని చేస్తా

## జనం పెల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండ సరోజ అంజిరెడ్డి

**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తొవ్వ ప్రతినిధి :డిసెంబర్ 8**

ఓట్లు వేసి గెలిపిస్తే సేవకురాలిగా పనిచేస్తానని మండలంలోని జనం పెల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బండ సరోజ అంజిరెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయిస్తాననాన్నరు.స్థానిక ఎన్నికల దృష్ట్యా సోమవారం గ్రామంలోని పలు వాడల్లో ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.నిరంతరం ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తానని,గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తానన్నారు .తనను గెలిపిస్తే ప్రజల వెంటే ఉండి, ప్రజా సమస్యలను తెలుసుకొని అధికారులతో మాట్లాడి తీర్చడానికి ప్రయత్నిస్తానని ఆమె స్పష్టం చేశారు



# అంగరంగ వైభవంగా నర్సంపేటలో అయ్యప్ప స్వామి పల్లివేట మహోత్సవం.

**నర్సంపేట, డిసెంబర్ 08, తొవ్వ స్వాగతం ప్రతినిధి:**

శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వావి ఆశీస్సులతోనర్సంపేటనియోజకవర్గప్రజలుఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని క్షేత్ర బలి,ఉత్సవ బలి, పల్లివేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ సర్వసైన్యాధ్యక్షులుగా అచ్చ దయాకర్ నిర్వహించారు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినపల్లివేటమహోత్సవకార్యక్రమానికి అతిథులుగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు , జిల్లా ఉపాధ్యక్షులురేసుశ్రీనివాస్ ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,రాష్ట్ర ఓ బి సి మోర్చ అధికార ప్రతినిధిగడ్డం ఆంజనేయులు,ములుగు జిల్లా నాయకులు కృష్ణ వేణి,మండలాల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్,ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు, యువ మోర్చజిల్లానాయకులు,నియోజకవర్గ నాయకులు అయ్యప్ప స్వామి భక్తులు, పెద్దలు, అన్న తమ్ముల్లు, అక్క చెల్లెళ్ళు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన నకి రేకంటి సుదర్శన్ దంపతులు

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: డిసెంబర్ 8**

రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నకిరేకంటి సుదర్శన్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి గరికె సత్యనారాయణ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్



TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం
సోమవారం,08-12-2025
జిల్లా వార్తలు

# వరంగల్ విద్యా అభివృద్ధిపై లోక్ సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

## వరంగల్ లో పీఎం శ్రీ పథకం, డ్రాపౌట్ల తగ్గింపు,

### విద్యార్థుల స్కాలర్షిప్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై వివరాలు కోరిన ఎంపీ

తొవ్వ ,ప్రతినిధి హన్మకొండ

,డిసెంబర్ 09 ధాన్ లోక్ సభలో సమాధానం ఇచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి RUSA పథకం కింద 50 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిధులతో పరిశోధన కేంద్రాలు, ఇన్నోవేషన్ ప్రాజెక్టులు, యువతకు మార్గదర్శకంగా నిలిచే ఎంట్రప్రెన్యూర్‌షిప్ హబ్‌లు ఏర్పాటు చేయబడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా %ూవీ-ఖూనాూ% పథకం కింద 56 కోట్లు కాకతీయ విశ్వవిద్యాలయం, హనుమకొండలోని కాకతీయ పురుషుల డిగ్రీ కళాశాల, వడ్డేపల్లిలోని పింగళి మహిళా డిగ్రీ కళాశాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో హాస్టల్‌లు, తరగతి గదులు, ప్రాథమిక సౌకర్యాలు మెరుగుపరచబడతాయన్నారు. పాఠశాలల విషయంలో, వరంగల్ జిల్లాలోని 16 పాఠశాలలను %ూవీ-ూఎ=×% పథకం కింద ఎంపిక చేసినట్లు మంత్రి ప్రకటించారు. ఇవి ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దబడతాయని తెలిపారు. %ూజ/ూ% విద్యార్థులకు ఈ సంవత్సరం తెలంగాణలో రూ.38 కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లు తెలిపారు. వీటిలో వరంగల్‌కు 144 మంది విద్యార్థులకు రూ.0.31 కోట్లు మంజూరయ్యాయి. అదనంగా %ూవీ-ూజీూ% పథకం కింద కాకతీయ విశ్వవిద్యాలయంలో 450 సీట్ల సామర్థ్యం గల రెండు హాస్టళ్లకు రూ.9 కోట్లు ఆమోదించబడినట్లు మంత్రి వివరించారు.అయితే, 2023-24లో వరంగల్ జిల్లాలో సెకండరీ స్థాయిలో 22.45% మంది విద్యార్థులు చదువు మధ్యలోనే మానేయడం తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నదని ఎంపీ డా. కావ్య పేర్కొన్నారు. విద్యార్థులు స్కూల్ వదిలిపెట్టకుండా ఉండేందుకు విద్యాశాఖ మరింత శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. దేశ అభివృద్ధికి అసలైన పునాది విద్యారంగమే అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. విద్యారంగాన్ని బలపరిస్తేనే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతుందని అన్నారు. వరంగల్ జిల్లాలో పాఠశాలల అభివృద్ధి, డ్రాపౌట్ల తగ్గింపు, %ూజ/ూ% విద్యార్థుల ప్రోత్సాహంపై కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.



## ధాన్యం కొనగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ.

-వ్యవసాయ అధికారి కే.రాజు

**బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 8.**



మండలంలోని గంధంపల్లిలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బయ్యారం వ్యవసాయ అధికారి కే.రాజు ఆకస్మికంగా పరిశీలించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఆయన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరాతీశారు. తూకం విధానం,తేమ కొలిచే పరికరాల పనితీరు,గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు.సిబ్బంది మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.సొసైటీ సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మెచరాజుపల్లిలో మాజీ ఎంపిపి 'ఎర్రబెల్లి' విస్తృత ప్రచారం..

### కత్తెర గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం.

**తొవ్వ, నెల్లికుదురు, డిసెంబర్ 08.**



మెచరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తూర్పటి శంకరయ్య కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, నవీన్ రావు గడపగడపకు తిరుగుతూ ఓటేయాలని అభ్యర్థించారు. మాధవి మాట్లాడుతూ.. గతంలో రెండు పర్యాయాలు సర్పంచ్ గా,ఒక్కసారి ఎంపిటిసి,ఎంపిపి గా పనిచేసి ఊరుకు ఉపకారం చేశామని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేపిస్తామని ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి శంకరయ్య,వార్డు అభ్యర్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# భర్తపై భార్య విచారణ.

- జిల్లా విద్యాశాఖలో అక్రమార్కులకు వత్తాసు.

పారదర్శకత లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులు.

అవినీతికి వత్తాసు పలుకుతున్న జిల్లా అధికారులు.

**ఖానాపూర్, డిసెంబర్ 08, తొవ్వ స్వాగతం ప్రతినిధి:**





మూతపడిన బడిలో ముప్పై వేలు మాయం శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా విద్యాధికారి కార్యాలయానికి విచారణ చేయాల్సిందిగా ఆదేశించారు. కాగా జిల్లా విద్యా శాఖలో అధికారుల తీరు అవినీతికి పట్టం కడుతూ అక్రమార్కులకుసహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పాఠశాల కు రాని ఓ ఉపాధ్యాయుడుని స్వయానా ఎంఈఓ రిపోర్టు పంపించి తదనంతరం వచ్చిన విచారణాధికారిని తప్పు దోవ పట్టించి సాక్ష్యాలు ఉన్నప్పటికీ అవినీతికి తెర తీసి విచారణ రిపోర్టు అతనికి అనుకూలంగా ఇచ్చినట్లుఆరోపణలువచ్చాయి. కాగా ఇదిలా ఉండగా స్వయంగా ఎంఈఓ భర్త పైనే నిధులు మాయం చేశారని ఆరోపణలు రావడంతో పాటు ఆ డబ్బులు కూడా ఇప్పుడు ఎంఈఓ గా పనిచేస్తున్న ఆ అధికారిణి ఖాతాలోకి మళ్లించినట్లు తెలుస్తోంది. అయితే జిల్లా విద్యాధికారులు మాత్రం దొంగ చేతులకు తాళాలు అందించినట్లు అధికారి భర్త పై విచారణను ఆ అధికారిణి ను విచారణ చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా జిల్లా విద్యాశాఖఅధికారిఆదేశించడం విడ్డూరంగా ఉంది. ఇంటా బయట అధికారులు ఇలా సహకరిస్తుండడంతో మండల విద్యాశాఖలోఅవినీతిపెరిగిపోయినట్లు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలానే ఉందా లేదా ఖానాపురం మీద మాత్రమే ప్రత్యేక ప్రేమ అధికారులు చూపిస్తున్నారా అనేది తేలాల్సి ఉంది. ఎంఈఓ పై ఒకటి రెండు కాదు అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ ఒక్కటి కూడా నిగ్గు తేలలేదు. ఓ ఉన్నత పాఠశాలలో విద్యార్థి చేత చేపలుకడిగించినఉపాధ్యాయుడిపై ఇప్పటికీ చర్యలు లేవు. దాని నివేదికను సైతం ఎంఈఓ స్వయంగా జిల్లా అధికారులకు అందించినట్లు సమాచారం. మండలంలో ముడుపులు ముట్టజెప్పిన వారికి ఒక రకమైన నివేదిక , ముడుపులు ఇవ్వని వారికి మరో రకమైన నోటీసులు ఇస్తూఇబ్బందులకుగురిచేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి స్వయంగా రంగంలోకి దిగితే తప్పితే సదరు ఎంఈఓ పై చర్యలు తీసుకోరు అన్నట్లు పరిస్థితి ఉంది అని ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# గుర్తు...గుర్తుంచుకోవాల్సిందే..

**బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 8.**

రోజు రోజుకు ఎన్నికల నిర్వహణ విధానంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు బ్యాలెట్ పేపర్ ద్వారా మాత్రమే జరిగే ఎన్నికలు,కాలక్రమేణా అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఓటింగ్ విధానం ఓటింగ్ యంత్రం (ఈవీఎం) శ్రీకారం చుట్టిన తొలిదశలో పోటీచేస్తున్న అభ్యర్థి పేరు, గుర్తు మాత్రమే ఉండగా ప్రస్తుతం ఫొటో కూడా ముద్రిస్తుండటంతో ఓటర్లకు ఎంపికలు మరింత సులభమయ్యాయి.అయితే పంచాయతీ ఎన్నికల్లో మాత్రం వేరుగా అనుసరిస్తున్నారు.ముఖ్యం గా బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థి పేరు ఉండదు.తెలుగు వర్ణమాల ప్రకారం వరుస సంఖ్య...దీనికి ఎదురుగా సదరు అభ్యర్థికి కేటాయించిన గుర్తు ఉంటుంది.సర్పంచ్,వార్డు సభ్యుల బ్యాలెట్లలో ఇదే విధంగా గుర్తులు మాత్రమే ఉంటాయి.అంటే పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు తెలిస్తే చాలనుకుంటే ఇబ్బందే.అందుకే సర్పంచి,వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తులను ఓటర్లు గుర్తు ఉంచుకుంటేనే మీకు ఇష్టమైన వారికి ఓటు వేసే అవకాశం ఉంటుంది.అందుకే గుర్తును తప్పకుండా గుర్తుంచుకోవాల్సిందే.



గ్రామ పంచాయితీ ఎన్నికల నమూనా బ్యాలెట్ పత్రము - 2025

సి.పి.ఐ., సి.పి.ఎం. పార్టీలు బలపరిచిన బయ్యారం గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు అభ్యర్థినిగా

శ్రీమతి తిరుమల స్వర్ణలత గారి

స్టూల్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని ప్రార్థన.

| క్ర.సం. | అభ్యర్థి పేరు | గుర్తు |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | తిరుమల స్వర్ణలత | |
| 4. | | |
| 5. | NOTA | |

పోలింగ్ తేది : 14-12-2025, ఆదివారం.

సమయం : ఉ॥ 07 గం॥ల నుండి మ॥ 01 గం॥ వరకు

స్టూల్ గుర్తుకే మన ఓటు.

# వరంగల్ కమిషనర్ పరిధిలో కొనసాగుతున్న ఆకస్మిక తనిఖీలు



### తనిఖీల్లో పాల్గొన్న వరంగల్ సీపీ

తొవ్వ ,ప్రతినిధి ,డిసెంబర్ 09:

వరంగల్ సీపీ ఆదేశాల మేరకు ట్రైసిటీ పరిధిలో పోలీసు సిబ్బంది సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని కాలనీలను దిగ్బంధం చేసి ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. అనుమానిత వ్యక్తుల వాహనాలు, ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు

Published and printed by; MUKESH VEERANTI.TGTEL/ 25/A0977.Cell no ;9398236146.7075529993. gmail.Thovvanews@gmail.com
Head office:THOVVA NEWS. #5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.
FIRZADHIGUDA,MEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146